ప్రజాశక్తి

బుధవారం 8 ఫిబ్రవరి 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

సమగ్ర సమాచారం లేకుండా సమావేశాలకు ఎలా వస్తారు?

అధికారులపై కలెక్టర్ విజయకృష్ణన్ ఆగ్రహం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సమగ్ర సమాచారం, నివేదికలు లేకుండా అధికారులు సమావేశాలకు ఎలా హాజరవుతారని కలెక్టర్ విజయకృష్ణన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ అంశాలపై సంబంధిత రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. గనులకు సంబంధించిన భూములకు ఎన్ఓసిలు ఇచ్చే సమయంలో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వ ఉత్తర్వుల ఆధారంగా భూములకు ఎన్.ఓ.సి.లు మంజూరు చేశారో తెలపాలని బాపట్ల, కర్లపాలెం తహశీల్దార్లను ఆడగ్గా సరైన సమాధానం చెప్పలేకపోవడంతో కలెక్టర్ మండిపడ్డారు. ఎన్.ఓ.సి. జారీ చేసే అధికారాలు, వాటి మార్గదర్శకాలు తెలుసుకోవాలని హెచ్చరించారు. స్పష్టమైన వివరాలు కూడా చెప్పలేకపోవడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు స్పష్టంగా తెలియకుండా విధులు ఎలా నిర్వర్తిస్తారంటూ అధికారులను నిలదీశారు. జిల్లాలో స్పందన అర్జీలను గడువులోగా పరిష్కరించాలన్నారు. పునరావతమయ్యే కేసులపై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. అక్రమ లేఅవుట్‌లను ఓ.టి.ఎస్ కింద క్రమబద్ధీకరించడానికి రుసుం వసూలు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు, స్మశానాలకు అవసరమైన భూములు కేటాయించాలన్నారు. 90 రోజుల్లో నివేశన స్థలాల కేటాయింపు, లబ్ధిదారులకు పంపిణీ చేయడానికి గుర్తించిన భూమి, లేఅవుట్ల ఏర్పాటుపై తహశీల్దార్లను అడగగా సమాధానం చెప్పలేకపోవడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. విధుల పట్ల అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఘాటుగా హెచ్చరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి కె లక్ష్మీశివజ్యోతి, బాపట్ల ఆర్డీఓ బి రవీందర్, చీరాల ఆర్డీఓ సరోజిని, రేపల్లె ఆర్డీఓ పార్థసారథి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పార్వతి, చీరాల తహసీల్దార్ ప్రభాకర్, సంతమాగులూరు తహశీల్దార్ అశోక్ వర్ధన్, అద్దంకి తహశీల్దార్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'వెలిగొండ' నిర్వాసితులందరికీ

ప్యాకేజీ అందేనా?

- కుటుంబాల సంఖ్య తగ్గించేందుకు ప్రభుత్వ వ్యూహం
- 2006-07లో ఖరారు చేసిన సంఖ్య కూడా ఇప్పుడు తగ్గింపు
- 2019లో 7300 కుటుంబాలుగా గుర్తించి.. మళ్లీ ఏదో సాకుతో కోత

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వెలిగొండ నిర్వాసితులందరికీ పున రావాస ప్యాకేజీలు అందటం ఇప్పుడు ప్రశ్నార్ధకంగా మారింది. ఏడాదికో కొత్త జాబితాను విడుదల చేస్తారు. అందులో కొందరి పేర్లు పోతాయి. కొన్ని కొత్తగా చేరతాయి. పాత నిర్వా సితులు మళ్లీ అర్జీలు ఇస్తుంటారు. కొన్నేళ్లకు మరో జాబితా ఇస్తారు. ఇందులోనూ కోతలుం టాయి. ఇలా 2006 నుంచి పలు జాబితాలు విడుదల చేశారు. ఇప్పటికీ నిర్వాసితులందరికీ వాటిల్లో స్థానం లేదు. 2019 నాటికి ఉన్న నిర్వాసితులతో ఒక జాబితా విడుదల చేశారు. ఇదే ఆఖరిదిగా తేల్చారు. అయితే ప్యాకేజీలు ఇవ్వలేదు.

ఈ నాలుగేళ్లలో మళ్లీ వయో పరిమితి దాటి నిర్వాసితులుగా సుమారు 700 నుంచి 800 మంది తేలారు. వీళ్ల కూడా దరఖాస్తులు పెట్టుకున్నారు. నిర్వాసితుల సంఖ్యను తేల్చాక వారికి ప్రకటించిన ప్యాకేజీలు ఇచ్చి పునరావాస కాలనీలకు పంపితే ఈ సమస్య ఉండదు. ప్రాజెక్టే పూర్తికానందున వారికి పునరావాస కాలనీలపై దృష్టి సారించలేదు. నాలుగేళ్ల నుంచే వీటిపై దృష్టి పెట్టారు. భూమి సేకరించి కాలనీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇంకా ఒకటీరెండు గ్రామాలకు భూసేకరణ కూడా జరగలేదు. పరిస్థితి ఇలా ఉంటే మరో నాలుగు నెలల్లో వెలిగొండను పూర్తి చేసి.. నీటిని విడుదల చేస్తామని మంత్రి ఆదిమూలపు సురేష్, టిటిడి ఛైర్మన్ వైవి. సుబ్బారెడ్డి ప్రకటించారు. వీరి ప్రకటన నిర్వాసితుల్లో మరింత కలవరానికి గురిచేస్తోంది. నిర్వాసితులకు న్యాయం చేయకుండా ఎలా సాధ్యమనే చర్చ తెరపైకి వచ్చింది. ఇప్పటికీ నిర్వాసితుల పట్ల సానుకూలత లేదు. వారి త్యాగాలను గుర్తించే పరిస్థితి లేదు. ముడుపులు ఇచ్చుకుని జాబితాల్లో చేర్చే స్థితికి పాలకపక్ష నేతలు తెచ్చారు. కొందరు వైసిపి నాయకులు నిర్వాసితుల నుంచి రూ.50 వేల నుంచి రూ.లక్ష దాకా తీసుకుని జాబితాల్లో పెట్టించారనే ఆరోపణలు నేరుగా నిర్వాసితుల నుంచే వస్తున్నాయి. అధికారులు ఇలాంటి చర్యలకు కూడా నిర్వాసితుల ▶ 2లో

జెఇఇ మెయిన్స్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల వివరాలు వెల్లడిస్తున్న 'శ్రీ సరస్వతి' యాజమాన్యం

జెఇఇ మెయిన్స్‌లో విద్యార్థుల ప్రతిభ

▲ 3లో

ప్యాకేజీ అందేనా.?

(మొదటిపేజీ తరువాయి)

విషయంలో ఎలా ఉంటున్నారనేదీ ఆందోళనగా మారింది. వెలుగొండ భూసేకరణ ప్రాజెక్టు అధికారులు నిర్వాసితుల విషయంలో పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారనే చర్చ బహిరంగంగానే వినిపిస్తోంది. ఇందులో స్థానిక వైసిపి నేతల పాత్ర కూడా స్పష్టంగానే ఉంది. దళారులుగా మారి నిర్వాసితులను దోచుకుంటున్నారు. ఇప్పుడు విడుదల చేసిన జాబితాలో కుటుంబాల సంఖ్య బాగా తగ్గింది. ఈ తగ్గుదల ఎలా ఉందంటే 2006-07లో విడుదల చేసిన సంఖ్య కన్నా తక్కువగా ఉంది. అప్పుడు 5200 కుటుంబాలను ఖరారు చేయగా తాజాగా విడుదల చేసిన జాబితాలో 4300 కుటుంబాలే ఉన్నాయి. అంటే సుమారు 1000 కుటుంబాలను కోత పెట్టారు. ఎందుకు పెట్టారంటే ఏదో సాకుతో వీరిని తప్పించారు. అప్పుడు నిర్వాసితులుగా ఉన్న వాళ్లు ఇప్పుడు ఎందుకు లేరన్నదే ప్రశ్న. ప్రాజెక్టు వస్తుందని, గ్రామాలు ఖాళీ చేయాలనే భయంతో కొందరు మార్కాపురం వంటి పట్టణాలకు వచ్చి ఉంటున్నారు. వీరిని ఇప్పుడు స్థానికంగా లేరనే పేరుతో తీసేశారు. 2019లో 7500 కుటుంబాలను తేల్చారు. ఇప్పుడు ఆ జాబితాలో ఉన్న పేర్లు కూడా కొన్ని గల్లంతయ్యాయి. అప్పట్లో నిర్వాసితులు పెద్దఎత్తున ఆర్డీఓ కార్యాలయం వద్ద రాత్రింబగళ్లు ఆందోళన చేసి సాధించుకున్నారు. వయోపరిమితిని పరిగణలోకి తీసుకుని 18 ఏళ్లు దాటిన వారికి కూడా స్థానం కల్పించారు. ఇప్పుడు అలాంటి వారి పేర్లు కూడా పోయాయి. 26 రకాల డాక్యుమెంట్లు సూచించి వాటిల్లో కనీసం నాలుగు తప్పనిసరిగా ఉండాలని షరతు పెట్టారు. 2006కు ముందు రేషన్‌కార్డులు, ఓటర్ ఐడీలు, జనాభాలో పేర్లు, పెళ్లి పత్రాలు, భూముల పాసుపుస్తకాలు, బ్యాంకు పుస్తకాలు, తాజాగా అయితే పాన్‌కార్డులు, ఆధార్‌కార్డులు ఇలా అనేక రకాలుగా పెట్టారు. ఇవన్నీ తెచ్చి ఇవ్వలేదనే కారణం చూపి చాలా కుటుంబాలను నిలువునా తీసేశారు. 2019 తర్వాత మళ్లీ వయోజనలుగా మారిన వారి సంఖ్య కూడా 800 వరకూ ఉంది. వీళు కూడా అర్జీలు పెట్టుకున్నారు. పాతజాబితాల్లో పేర్లు పోయిన నిర్వాసితులు అర్జీలు పెట్టుకున్నారు. ఇలా ఇప్పుడు 3900 మంది అర్జీలు పెట్టుకున్నారు. వీటిని విచారణ పేరుతో అధికారులు గుట్టుగా ఉంచారు. ఎంత మంది నిర్వాసితులుగా అర్హత సాధించారు? ఎంతమందిని తీసేశారనే సమాచారం కూడా గ్రామాల్లో పెట్టలేదు. సచివాలయాల్లో నోటీసు బోర్డులో జాబితాలు పెడితే స్పష్టత వస్తుంది. ఈ తరహా చర్యలు లేవు. నిర్వాసిత గ్రామాల్లో అంతా అయోమయం కొనసాగుతోంది. వాస్తవానికి అందరూ నిర్వాసితులే కదా? అక్కడున్న అధికారులకూ, పాలకపక్ష నేతలకు, ఇతర రాజకీయపార్టీల నేతలకు అందరికీ తెలుసు. అయినా అధికారులకు ఇచ్చిన ఆదేశాలతో నిర్వాసితుల సంఖ్యను తగ్గించే వ్యూహం అమలు జరుగుతోంది. ఎందుకంటే ఒక్కో కుటుంబానికి రూ.12.50 లక్షలు ప్యాకేజీ ఇవ్వాల్సి ఉంది. అందుచేత ఎంత మందిని తగ్గిస్తే అంత మిగులుతుంది. ఇదే వ్యూహం. ఇప్పటికైనా ప్రాజెక్టు కోసం అన్ని రకాలుగా త్యాగాలు చేసిన నిర్వాసితుల పట్ల ప్రభుత్వం ఉదారంగా ఉండాలి. బడ్జెట్‌లో నిధులు కేటాయించాల్సి ఉన్నందున అధికారులకు ఆదేశాలు ఇచ్చి వారి సంఖ్యను తగ్గిస్తే వివాదాలు కొనసాగుతూనే ఉంటాయి. కార్యాలయాల చుట్టూ నిర్వాసితులు తిరుగుతూనే ఉంటారు. అన్నీ కోల్పోయిన నిర్వాసితులను రోడ్డున పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే..

మోపిదేవికి కృతజ్ఞతలు

ప్రజాశక్తి - రేపల్లె

బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(బుడా) చైర్మన్‌గా తన నియామకానికి సహకరించిన రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావును మంగళవారం ఆయన గృహంలో దేవినేని మల్లికార్జునరావు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో ఎస్‌పి తనిఖీ

ప్రజాశక్తి-మద్దిపాడు

వార్షిక తనిఖీల్లో భాగంగా మద్దిపాడు పోలీస్ స్టేషన్‌ను ఎస్‌పి మల్లికగర్గ్ మంగళవారం తనిఖీ చేశారు. తొలుత పోలీసుస్టేషన్ ఆవరణం, వివిధ రూములను, ఉమెన్ హెల్ప్ డిస్క్ పరిశీలించారు.అనంతరం పోలీసు స్టేషన్‌లో గ్రేవ్/నాన్ గ్రేవ్ కేసుల నమోదు వాటి దర్యాప్తు, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, ఇతర కేసుల యొక్క సిడి ఫైల్స్ , పెండింగ్ ట్రయల్ కేసుల ఫైళు ,,స్టేషన్‌లో నిర్వహిస్తున్న జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, ప్రాపర్టీ రిజిస్టర్, గన్ లైసెన్స్,కోర్ట్ సంబంధించిన రికార్డ్స్ మరియు ఇతర రికార్డులను పరిశీలించారు. పాత పెండింగ్ కేసులు, కోర్టు విచారణలో ఉన్న కేసులు, గ్రేవ్ కేసుల్లో దర్యాప్తు గురించి ఆరా తీశారు. అనంతరం సచివాలయ మహిళా పోలీసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దిశ రిజిస్ట్రేషన్, అనుమానిత/కొత్త వ్యక్తుల వివరాలు సేకరణ, గ్రామాలలో ప్రైవేట్ సీసీటీవీ కెమెరాల పనితీరు, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు గుర్తింపు మరియు ఇతర అంశాలపై ఆరా తీశారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి పని తీరు, వారి విధులు, పని చేయు ప్రాంతాలు, అక్కడ ఉన్న పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో వత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ ప్రజలకు మంచిగా సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్‌పి యు.నాగరాజు, డిఎస్‌బి డిఎస్‌పి బి.మరియదాసు, ఒంగోలు రూరల్ సిఐ శివరామకష్ణ, సిఐ ఆర్.రాంబాబు, ఐటీ కోర్ ఎస్ఐ కె.అజయ్ కుమార్, మద్దిపాడు ఎస్ఐ శ్రీరామ్, ఎస్‌పి సిసి నారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్‌పి మల్లిక గర్గ్

అండగా ఉంటా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చీరాల

వినాయకుడి గుడి శంకుస్థాపన తాత్కాలికంగా నిలిచిన నేపథ్యంలో గుడి పున: నిర్మాణానికి తాను అన్నివేళలా అండగా ఉంటానని అధైర్య పడవద్దని వేటపాలెం మండలం కొణిజేటి చేనేత పురికాలనీ గ్రామస్తులకు చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకష్ణమూర్తి హామీ ఇచ్చారు. చీరాల ఆర్ అండ్ బి అతిథి గహంలో ఎమ్మెల్యే కరణం బలరామకష్ణమూర్తిని శ్రీలక్ష్మీ గణపతి మందిర నిర్మాణ కమిటీ, కొణిజేటి చేనేతపురి కాలనీవాసులు మంగళవారం కలిసి తమ సమస్యను తెలియజేశారు. తమ కాలనీలో వినాయకుడి గుడి నిర్మాణానికి ఏర్పాటు చేసుకున్న స్థలంలో రెవెన్యూ అధికారుల ప్రభుత్వ అనుమతులు లేకుండా గుడి నిర్మాణం చేయవద్దని చెప్పినట్లు తెలిపారు. ఆ స్థలాన్ని ఇతరులకు కేటాయించినట్లు తెలిపారు. గుడి శంకుస్థాపనను కూడా నిలుపుదల చేసినట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలు ఆ స్థలంలో వినాయకుడి గుడి ఏర్పాటు చేసుకునేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహించుకున్నామన్నారు. గుడి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కరణం బలరామకష్ణమూర్తి మాట్లాడుతూ రెవెన్యూ అధికారులతో మాట్లాడి పూర్తి విచారణ చేపట్టి వినాయక గుడి నిర్మాణ సమస్యను అతి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మీ గణపతి మందిర నిర్మాణ కమిటీ ప్రతినిధులు, కొణిజేటి చేనేత పురి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF III ADDL FAMILY COURT AT CHENNAI

H.M.O.P.No.3451 OF 2022.

P.Sreenath, S/o Balasubbaiah, No.49/15, Krishna Dass Road, Jamalia Chennai - 600 012. .....Petitioner

-Vs-

P.Swathi, W/o, P.Sreenath, No.1-84-2, Ankalamma Veedhi, Pamur Town, Prakasam District, Andhrapradesh - 523 108. ...Respondent

Kindly take notice that the petitioner filed the above H.M.O.P.No.3451 of 2022 before the Hon'ble III Addl Family Court at Chennai. The court said was posted on 12.01.2023 for your appearance. You're asked to appear on 10.02.2023 at 10.30am please note that learned III Addl Family Court at Chennai and above said date and time failing which the above matter will be decidedin your absence.

P.Sreenath

Party in person

పాఠశాలల్లో తనిఖీ

మద్దిపాడు : మండల పరిధిలోని ఘడియా పూడి, గార్లపాడు ప్రాథమిక పాఠశాలలను రాష్ట్ర కాన్సల్ డెంట్ ఫర్ ఆయో సాల్ట్ పరిశీలకలు డాక్టర్ సుమిత్ర, జిల్లా ఆర్‌బిఎస్‌కె ప్రాజెక్ట్ అధికారి. జి. భగీరథ, స్థానిక పిహెచ్‌సి డాక్టర్ ఆనంద మోహన్ తెలిపారు.

సమగ్ర యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

నాగులుప్పలపాడు : సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడు సాధించవచ్చు అని ఉద్యాన వన శాఖాధికారి ప్రత్యూష తెలిపారు. మండలంలోని పోతవరంలో ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో మిరప సాగు చేసే రైతులకు తోటబడి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. తొలుత అధికారులు మిరప తోటలు పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. యాజమాన్య పద్ధతులు పాటించడంతో పాటు అధిక నత్రజని ఎరువుల వినియోగం తగ్గించి సుక్ష్మధాతు లోపాలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ విహెచ్ఎ శతి, హారిక, ప్రకతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఒంగోలు మూడవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

ఏ.ఎస్.నెంబర్ 85/19

కేతా దామోదరరావు వగైరా ...అప్పిలెంట్స్

వర్సెస్

గోబిదేసి కవిత వగైరా ....రెస్పాండెంట్స్

To

అర్2) ఈమని జయప్రద భర్త వెంకటేశ్వర్లు
అర్3) ఈమని వెంకట నయనదుర్గ ప్రసాద్ తండ్రి వెంకటేశ్వర్లు
అర్4) ఈమని రామకిషోర్ తండ్రి వెంకటేశ్వర్లు
అర్5) ఈమని మురళీధర్ తండ్రి వెంకటేశ్వర్లు.
డోర్ నెంబర్ 37-1-415 (19) రామ్‌నగర్
ఒంగోలు

పై అప్పిలులోని అప్పిలేంట్స్ మీపై అప్పీలు చేయగా మీ నోటీస్ నిమిత్తం తేదీ 11-4.-23 దికి వాయిదా అయివున్నది కావున మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట ఆరోజు ఉదయం 10:30 కి స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకునవలెను లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును

ఇట్లు
జి.చంద్రశేఖర్
న్యాయవాది, ఒంగోలు

జనరల్ నోటీస్ ప్రకటన
మహారాజశ్రీ రేపల్లె సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

SOP NO: 1/2023

మధ్య:-
1.దాసరి రోహిణి.....
2.దాసరి అశ్విత్ మైనర్ అయినందున. మై"గా" తల్లీ R1) ... పిటిషనర్స్

మరియు

1.దాసరి రాజీ కుమారి @ రజిని కుమారి
2. దాసరి ఏసుదాసు ....రెస్పాండెంట్లు

పై నెంబరు పిటిషన్ లో 1వ పిటీషనర్ కు భర్త 2వ పిటిషనర్ కు తండ్రి అయిన రేపల్లె మండలం బాపట్ల జిల్లా చోడాయపాలెం గ్రామ కాపురస్తుడు, లేటు దాసరి రాజేష్‌బాబు " Indo Tibetan Border Force" నందు H.C గా ఉద్యోగం చేయుచు 01-03-2020 వ తేదీన మరణించినందున సదరు చనిపోయిన దాసరి రాజేష్ బాబు గారికి పిటీషనర్లు మాత్రమే వారసులని అతని తాలూకు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా మొత్తం Pension బెనిఫెట్స్‌ను పొందుటకు గాను పై కోర్టులో వారసత్వపు సర్టిఫికెట్ను పొందుటకు Succession OP ని పై నెంబరున దాఖలు చేసుకొనగా అందు విషయమై ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు గాని ఆక్షేపణలు గానీ ఉన్న యెడల పై తెలిపిన కోర్టు వారి ఎదుట ది.23-02-2023వ తేదీన ఉదయం. 10: 30గం.లకు హాజరు అయి తమ యొక్క ఆక్షేపణలు తెలియపరుచు కొనవలసినగా యావన్మంది ప్రజానీకానికి ఇందు మూలముగా తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం //

వాయిదా తేదీ : 23-02-2023.
రేపల్లె
07-02-2023

గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్
పిటీషనర్స్ తరఫున న్యాయవాది
రేపల్లె.

షెడ్యూల్

Pension amount due from indo tibetan Border police force Rs. 11,35,967-00 Rupess Eleven lakhs thirty five thousands nine hundred and sixty seven only.

గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్
పిటీషనర్స్ తరఫున న్యాయవాది
రేపల్లె.

ప్రకాశంజిల్లా ఫర్మినెంట్ ఫండ్ నిధి లిమిటెడ్,ఒంగోలు

Regd No : 01-24240

(Recognised by Government of India as a " NIDHI " Company)

D.No : 34-1-8, Opp.Old Govt.Hospital(Matha and Sisu Hospital)

Near District Court, ONGOLE - 523001, Prakasam District, A.P

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారులు మా సంస్థ నందు బంగారు నగలు తాకట్టు పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపిననూ తిరిగి చెల్లించని కారణంగా సంస్థ నిబంధనలు మేరకు తేది : 23-02-2023 గురువారం మధ్యాహ్నం 3.00 గం.లకు మా సంస్థ ఆవరణములో బహిరంగ వేలం వేయబడును. వేలం వేసినా బాకి రద్దు కానియెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారులు ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులు తిరస్కరించినవారికి పత్రికా ముఖమున చివరి సారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

వ.నెం.	లోన్‌ఖాతా నెం	ఋణగ్రహీతపేరు	అడ్రసు	స్థూలబరువు గ్రా.
1	24	దేవరపాటి సురేంద్రబాబు తండ్రి సాంబయ్య	డోర్‌నెం :2-159A కె.సి.రోడ్,చింతగుంపల(పి) గోనసపూడి,చిన్నగంజాం	105.810
2	25	పోకూరి స్వాతి భర్త రఘుప్రసాద్‌చౌదరి	పురంసెంటర్ టంగుటూరు	250.400
3	29	మేళం రవి తండ్రి ధనుంజయరావు	7-532 ఆదర్శనగర్‌కాలనీభట్ల మాచవరం,సంతనూతలపాడు	15.700
4	30	మేళం రవి తండ్రి ధనుంజయరావు	7-532 ఆదర్శనగర్‌కాలనీభట్ల మాచవరం,సంతనూతలపాడు	10.100
5	41	తీగల సావిత్రి భర్త ప్రతాప్	35-2-167/1 రామాలయంవీధి,జక్కరయ్య హాస్పిటల్ దగ్గర,ఒంగోలు	40.370
6	63	తగరం సౌజన్య భర్త ప్రసాద్	1-208 తూర్పుక్రిస్టియన్‌పాలెం ఒంగోలు	20.040

షరతులు : 1. వేలంలో పాల్గొనదలచినవారు రూ.10,000/- (అక్షరముల పది వేల రూపాయిలు మాత్రమే) ధరావత్తు చెల్లించవలెయును. 2.వేలంలో ఆభరణములు పొందిన వారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి ఆభరణములను పొందవలెయును. వేలంలో ఆభరణములను పొందనివారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి ఇవ్వబడును. 3. ఏ స్థితి లోనైనా వేలం నిలుపుదల చేయుటకు గాని నియమ నిబంధనలు మార్చుకొనుటకు గాని సంస్థ వారికి పూర్తి అధికారము కలదు. 4. వేలములో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు గాని సంస్థ వారికి పూర్తి అధికారము కలదు. 5. వేలంలో పాల్గొనువారు ఆధారు మరియు పాన్ కార్డు కాఫీలను సమకూర్చవలెయును.

ఒంగోలు **సం/- అధీకృత అధికారి**
తేది : 07-02-2023 **టి.రమణయ్య**

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని నిరసన

ప్రజాశక్తి- రేపల్లె

అరవపల్లి కాల్వగట్టు సమీపంలో పూరిగుడిసె వద్ద ఊలుపాలెం గ్రామానికి చెందిన రాముల సామియేలు మృతదేహమై కనిపించిన ఘటన పాఠకులకు విధితమే. మృతుడు సామియేలు (31)ది హత్యేనని, కేసును పూర్తిగా విచారించి మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు ప్రభుత్వ వైద్యశాల ఎదురు రహదారిపై మంగళవారం నిరసన తెలిపారు. ఆత్మహత్య, అనుమానస్పద మతిగా పోలీసులు కేసులు నమోదు చేయడం తగదన్నారు. మృతుడి కుటుంబానికి అన్యాయం చేయరాదని, న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వాస్తవాలను వెలుగులోకి తెచ్చి హత్య చేసిన వారిని శిక్షించాలన్నారు. ఈ విషయం గురించి తెలుసుకున్న పట్టణ సిఐ విజయచంద్ర నిరసన స్థలానికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో విచారణ చేసి మృతుడి కుటుంబానికి న్యాయం చేస్తామన్నారు. అనుమానితులు ఎవరైనా ఉంటే తమకు సమాచారం అందించాలని నచ్చచెప్పి నిరసనను విరమింపజేశారు.

నిరసన తెలుపుతున్న మృతుడి బంధువులు

చెరువు స్థలం స్వాధీనంపై

హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

ప్రజాశక్తి-పర్చూరు

చెరువు భూమిని స్వాధీనం చేసుకోవటంపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. పర్చూరు మండలం తిమ్మరాజుపాలెంలో సర్వే నంబరు 107లో గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు 8.84 ఎకరాల చెరువు భూమిని అనేక సంవత్సరాలుగా సాగు చేసు కుంటున్నారు. దీనిపై గత 9 సంవత్స రాలుగా దావాలు జరుగుతున్నాయి. గత ఏడాది సెప్టెంబరులో పంచాయతీ స్థలానికి రెవెన్యూ అధికారులు నోటీసు ఇవ్వటాన్ని తప్పుపట్టిన హైకోర్టు వాటిని రద్దు చేసింది. పంచాయతీ తగిన చర్యలు తీసుకోవచ్చుని తెల్పిచెప్పింది. ఈ నేపథ్యంలో ఈనెల 6న ఎంపిడిఒ మరియు పంచాయతీ కార్యదర్శి తిమ్మరాజుపాలెంలో కొలతలు వేయించి భూమిని స్వాధీనం చేసుకున్నారు. రెవెన్యూ అధికారులకు సంబంధం లేదని హైకోర్టు స్పష్టం చేసినా వారి సహకారంతో ఎంపిడిఒ భూమి స్వాధీనం చేసుకోవటంపై సాగు దార్లలో ఇద్దరు రైతులు హైకోర్టును ఆశ్ర యించారు. ఒకరు 1.84 ఎకరాలు, మరొ కరు 0.84 సెంట్లు సాగు చేసు కుంటు న్నామని, నోటి దగ్గరకు వచ్చిన పైరు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని తెలిపారు. దీనిపై స్పందించిన హైకోర్టు రెవెన్యూ అధికారుల జోక్యం కోరటాన్ని తప్పుపడుతూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

శింగరాయకొండలో పట్టపగలు చోరీ

- మూడు సవర్ల బంగారం
- రూ.1.25 లక్షల నగదు అపహరణ

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండలో మంగళవారం పట్టపగలే చోరీ జరిగింది. దొంగలు దర్జాగా ఓ ఇంటి తాళం తీసి లోనికి వెళ్లి ఇంట్లోని బంగారం, నగదును తీసుకెళ్లారు. శింగరాయకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని బైరాగి మన్యం మూడో లైన్‌లో నివాసం ఉంటున్న సంషాద్ బేగం మధ్యాహ్నం సమయంలో పిల్లలకు భోజనం పెట్టేందుకు పాఠశాల వద్ద వెళ్లింది. తిరిగి వచ్చి చూడగా తాళం తీసి ఉంది. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించింది. బాధితుల సమాచారం మేరకు సిఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్ఐ ఫిరోజా ఫాతిమా, ఎఎస్ఐ మహబూబ్ బాషా ఘటనా స్థలానిన పరిశీలించారు. ఇంట్లో సామాన్లు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. ఇంట్లో ఉన్న మూడు సవర్ల బంగారం, ఇంటి నిర్మాణం కోసం దాచిపెట్టుకొని ఉన్న రూ.1.25 లక్షల నగదు అపహరణకు గుర య్యాయి. పోలీసులు చుట్టుపక్కల ప్రాంతాల వారిని విచారించారు. పట్టపగలు ఇళ్ల మధ్యలో ఉన్న ఇంటిలో దొంగతనం జరగటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

ఘటనా స్థలంలో పరిశీలిస్తున్న సిఐ

రమాబాయి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రమాబాయి జీవితం ఆదర్శనీయం

ప్రజాశక్తి- రేపల్లె

భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని జై భీమ్ భారత పార్టీ రేపల్లె అసెంబ్లీ అభ్యర్థి దోవా రమేష్ రాంజీ కొనియాడారు. రమాబాయి అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకుని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద రమాబాయి చిత్రపటానికి మంగళవారం పూలమాలలు వేసి నివాళ లర్పించారు. ఈ సందర్భంగా రమేష్ రాంజీ మాట్లాడుతూ అంబేద్కర్‌ను తన త్యాగాల పునాదుల మీద ఓ మేను పర్వతంలా నిలబెట్టిన ధన్యజీవి రమాబాయి అని తెలిపారు. అంబేద్కర్ ఎదుగుదలలో ఒక్కొక్క మెట్టు వెనుక రమాబాయి తల్లి పంటి బిగువున బిగబెట్టిన బాధ తాలూకా గాయాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త బారిష్టర్ అయినా పిడకలు చేసి అమ్మి కుటుంబ ఖర్చులకు పోను అందులో కొంత సొమ్మును డాక్టర్ అంబేద్కర్ చదువులకు పంపించేవారని తెలిపారు. జై భీమ్ భారత్ పార్టీ బాపట్ల పార్లమెంటు అభ్యర్థి పెనుమల సుబ్బారావు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను ఆరాధిస్తున్న వర్గాలు రమాబాయి అంబేద్కర్ త్యాగాన్ని గుర్తించకపోవడం శోచనీయమన్నారు. రమాబాయి త్యాగాన్ని గుర్తించిన అంబేద్కర్ 1941లో రాసిన ది థాట్స్ ఆన్ పాకిస్తాన్ పుస్తకాన్ని ఆమెకు అంకితం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అంబేద్కర్ ప్రపంచ విశ్వ విజ్ఞాన గనిగా నేడు కీర్తింప బడుతున్నారంటే అందులో రమాబాయి పాత్ర అమోఘమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు ఆవుల సాంబశివరావు, వికలాంగుల సంఘం అధ్యక్షుడు నీలా జోజి బాబు, టైలర్ యూనియన్ నాయకులు మేరా సాహెబ్, న్యాయవాదులు కర్ర ప్రతాప్ కుమార్, తెనాలి దీనరాజు రామారావు, నాయకులు చెరుకూరు లక్ష్మణరావు కారుమంచి ఆశీర్వాదం రాంబాబు నాయుడు బుజ్జి మంగయ్య పాల్గొన్నారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న నాయకులు

సిఎం జగన్‌కు రుణపడి ఉంటాం

డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు

ప్రజాశక్తి- చీరాల

ప్రభుత్వ ఆధీనం లోని అన్ని ఆలయ కమిటీలలో పాలక మండలి సభ్యులుగా ఓ నాయి బ్రాహ్మణుడు ఖచ్చి తంగా ఉండే లా గవర్నర్ ఆర్డినెన్సు జారీ చేసి, తిరుమల తిరుపతి దేవస్థానం, దేవాదాయ శాఖ పరిధిలోని 610 దేవాలయాల పాలకమండలిలో నాయిబ్రాములకు బోర్డు మెంబర్లు అవకాశం కల్పించినందుకు సిఎం జగన్‌కు నాయిబ్రాహ్మణులందరూ రుణపడి ఉంటారని డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు తెలిపారు. చీరాల పేరాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో థాంక్యూ సిఎం అంటూ చీరాల గడియార స్తంభం సెంటర్‌లోని దివంగత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం సిఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలా భిషేకం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు, డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ షాపు ఉన్న ప్రతి నాయా బ్రాహ్మణులకు ఏడాదికి రూ.10వేలు, ఉచిత కరెంటు కల్పిస్తూ జీవో నంబర్ 50 విడుదల చేయటం హర్షణీయమని తెలిపారు. నాయా బ్రాహ్మణులకు ఎమ్మెల్సీగా అవకాశాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో గోగులపాటి నారాయణ ,పెరుగుపల్లి అశోక్‌రాం, చీరాల పేరాల నాయా బ్రాహ్మణ సేవా సంఘం ప్రెసిడెంట్ మాచవరపు వెంకటేశ్వర్లు, కలవకురి సుబ్బారావు ,ఆతిన బోసుబాబు, వల్లూరి వెంకటస్వామి,వేటపాలెం నాయకులు అజయ్ బాబు, మాచవరపు శ్రీను, వేటపాలెం శ్రీను,నాగ పాల్గొన్నారు.

నిందితుడికి రిమాండ్

ప్రజాశక్తి-పర్చూరు

కోడలిపై అత్యాచారం కేసులో నిందితుడైన మామయ్యకు పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వి.నాగేశ్వరరావు నాయక్ రిమాండ్ విధించారు. తనను తన మామ బెదిరించి పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు కారంచేడుకు చెందిన ఓ వివాహిత ఎస్‌పికి ఫిర్యాదు చేసింది. తన భర్త కూడా అత్యాచారానికి సహకరించాడని పేర్కొంది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంకొల్లు సిఐ వి.సూర్యనారాయణ దర్యాప్తు చేసి నిందితుడు ఆర్.సీతారామయ్యను అరెస్టు చేసి పర్చూరు కోర్టులో హాజరు పరిచారు. నిందితుడి ఈనెల 20 వరకు రిమాండ్ విధించి ఒంగోలు జైలుకు తరలించినట్లు సిఐ వివరించారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - పంగులూరు

మండల పరిధిలోని ఆరికట్ల వారి పాలెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు రేణింగవరం ఎస్ఐ తిరుపతిరావు తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.7,850 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో ఎవరైనా ,ఎక్కడైనా, పేకాట ,కోడిపందాలు లాంటి జూదాలు నిర్వహిస్తే వారి కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

యువకుడు మృతి

ప్రజాశక్తి- కొత్తపట్నం

బైకును మరో వాహనం ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. మరో యువకుడికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని సంకువానిగుంట గ్రామ సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మండల పరిధిలోని ఈతముక్కల ఎస్‌సి కాలనీకిచెందిన కట్ల కౌశిక్ (19), అతని స్నేహితుడు మన్నెం సాయి కృష్ణ బైకుపై ఒంగోలు నుంచి గ్రామానికి వస్తున్నారు. సంకువానిగుంట వద్దకు వచ్చేసరికి వెనుకు నుంచి వీరి బైకును మరో వాహనం ఢీకొంది. దీంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఒంగోలులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కట్ల కౌశిక్ మృతిచెందాడు.

పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి-పర్చూరు

త్వరలో జరగనున్న ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు శాసన మండలి (గ్రాడ్యుయేట్ మరియు ఉపాధ్యాయ) ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ స్టేషన్లలో ఉండాల్సిన సౌకర్యాలు తదితర విషయాలను ఉన్నతాధికారుల ఆదేశాలకు పోలింగ్ స్టేషన్లు పరిశీలన చేసినట్లు తహశీల్దారు కె.నెహ్రూబాబు తెలిపారు. మండలంలో పట్టభద్రులకు 2 చోట్ల పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. పర్చూరు బొమ్మల సెంటర్ వద్ద ఉన్న యుపి పాఠశాలలో గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్, టీచర్స్ పోలింగ్ స్టేషన్ ఉందన్నారు, వీరన్నపాలెం హైస్కూలులో, భూషాయ పాలెం - వీరన్నపాలెం గ్రామాలకు పోలింగ్ స్టేషన్ ఉందన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తహశీల్దారు ఎన్నికల డిటీ ఆర్.వాసుదేవరావు, సీనియర్ అసిస్టెంట్ ఎం.సత్యనారాయణ ఉన్నారు.

పెరటి కోళ్లు పంపిణీ

ప్రజాశక్తి -భట్టిప్రోలు

మండల పరిషత్ కార్యాలయంలో డిఆర్‌డిఎ ద్వారా మహిళలకు పెరటి కోళ్లను మంగళవారం పంపిణీ చేశారు. ఎంపిపి డివి. లలితకుమారి చేతులమీదుగా ఈ కోళ్లు అందజేశారు. ఒక్కొక్క యూనిట్ రూ.4, 800 రూపాయలు కేటాయించి మూడు పుంజులు,9 పెట్టలు అందజేశారు. ఒక్కొక్క యూనిట్‌కు క్వింటా దాణా, మందులు అందజేసినట్లు ఎంపిఎం శోభన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకంతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ఉదయ్ భాస్కర్,గ్రామ సర్పంచి దారా రవికిరణ్మయి, ఇఒపిఆర్‌డి శేఖర్ బాబు, నాయకులు మల్లేశ్వరరావు,బాలాజీ పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పేదల అభ్యున్నతికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

పేదల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. మండల పరిధిలోని చెరువుజమ్ములపాలెం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడప గడపకూ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల జీవితాల్లో మార్పులు వచ్చి ఆనందంగా జీవించేలా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రఘుపతిని అభినందిస్తున్న దేవినేని

బుడా అభివృద్ధికి కృషి : దేవినేని

బాపట్ల : బాపట్ల అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ అభివద్ధికి కృషి చేస్తామని బుడా చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జున రావు తెలిపారు. శాసనసభ మాజీ ఉపసభాపతి బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతిని ఆయన స్వగహంలో దేవినేని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బాపట్ల అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్‌గా తమ నియామకానికి సహకరించిన కోన రఘుపతికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేవినేని మాట్లాడుతూ నూతన జిల్లాగా ఏర్పడిన బాపట్ల అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ అభివద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో అభివద్ధికి తమ శాయశక్తుల కషి చేస్తానన్నారు. కోన రఘుపతిని అభినందించిన వారిలో రేపల్లె కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మీసాల శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోనుగుంట్ల కాశీ విశ్వనాథగుప్తా, మాజీ ఎంపిపి కోటేశ్వరరావు ఉన్నారు.

ఎస్‌పితో నసురుద్దీన్ బాషా

ఎస్‌పిని కలిసిన నసురుద్దీన్ బాషా

బాపట్ల రూరల్ : బాపట్ల ఎస్‌పి వకుల్ జిందాల్‌ను పొన్నూరు అంజమన్ వైస్ ప్రెసిడెంట్ మొల్లా నసురుద్దీన్ బాషా మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నసురుద్దీన్ బాషా ప్రముఖ గౌస్ వెల్డింగ్ సంస్థ యజమాని. ఆ సంస్థ ఆధ్వర్యంలో బాపట్ల పోలీస్ శాఖకు సంబం ధించిన పలు పనులు నిర్వహించారు. గతంలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ఏర్పాటులో బాషా తన వంతు కషి చేశారు. పలు పోలీస్ కార్యాలయాల్లో ఆయన పనులు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్‌సి వకుల్ జిందాల్ బాషాను అభినందించారు. భవిష్యత్తు లో అనేక పనులు చేయాల్సి ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమం లోఎస్‌బి సిఐ అలహరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులు, యువతకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు బాపట్ల జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర డిజిపి కెవి.రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు 'యువత మేలుకో – భవితను మలచుకో – డ్రగ్స్ వదులుకో' అనే నినాదంలో జిల్లాలోని వివిధ కళాశాలలు, పాఠశాలల్లోని విద్యార్థులకు మాదకద్రవ్యాలకు ఎలా దూరంగా ఉండాలో సూచనలు ఇస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమైన ప్రదేశాలలో "డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా" అనే ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. మాదక ద్రవ్యాలు మానవ శరీరానికి ఎక్కువ హాని కలిగిస్తాయని తెలిపారు. వీటి వినియోగం ప్రమాదమైన వ్యసనమని, యువతరాన్ని దారి మళ్ళించి

అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారులు

చెడు మార్గాలలో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనదన్నారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలో, కళాశాలలో చేర్పిస్తున్నారన్నారని తెలిపారు. అయితే కొందరు స్నేహితుల ప్రభావం వల్ల డ్రగ్స్ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఒకసారి డ్రగ్స్‌కి అలవాటయితే జీవితాన్ని అధ్ఞపాతాళానికి వెళ్తుందని తెలిపారు. గంజాయి, నల్లమందు, మార్ఫిన్, హెరాయిన్, చరస్, మారిజువానా, కొకైన్, ఎల్ఎస్‌డి మొదలగు వాటికి దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్స్టెన్సస్ చట్టాన్ని చేసినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాలను వినియోగించిన, కలిగివున్న ,విక్రయించిన, రవాణా చేసిన 10 నుంచి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష పడుతుందని తెలిపారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే సత్ప్రవర్తన అలవరుచుకొని జీవితంలో ఉన్నతంగా జీవించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా, ఎవరైనా మాదకద్రవ్యాలను కలిగి ఉన్న విక్రయిస్తున్న లేదా సేవిస్తున్నారన్న సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ లేదా ఎస్‌పి బాపట్ల హెల్ప్ లైన్ నెంబర్ 8333813228 , ఎస్ఇ.బి టోల్ ఫ్రీ నెంబర్ 14500కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్‌పి తెలిపారు.

ఉద్యోగాలకు సిఇసి విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-చీరాల

చీరాల ఇంజినీరింగ్ కళాశాలలో ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మంగళ వారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. 15 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక య్యారు. కంపెనీ ప్రతినిధులు మొదట రాత పరీక్ష నిర్వహించారు. అందులో అర్హత సాధించిన వారికి సాంకేతికత పై పరీక్ష నిర్వహించారు. అనంతరం ఇంటర్వ్యూలు నిర్వహించి 15 మందికి ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ప్రాంగణ ఎంపికలకు బిటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న సిఎస్‌సి, ఇసి, ఇఇ విద్యార్థులు హాజర య్యారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాధ్యం నేపథ్యంలో ఉద్యోగ నియామకాలు తగ్గుతున్న పరిస్థితుల్లో తమ కళాశాల నుంచి 15 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావటం హర్షణీ యమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఒడి లు డాక్టర్ షేక్ బషీరా, డాక్టర్ సౌజన్య , పద్మావతి, ప్లేస్మెంట్ ఆఫీసర్ బాజీ షాహిద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

విజయవాడలో రాష్ట్రస్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ ఆటల పోటీలు నిర్వహించారు. కబడ్డీ పోటీల్లో బాపట్ల పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా బాపట్ల పాలిటెక్నిక్ కాలేజీలో విజేతలకు మంగళవారం అభినందన సభ నిర్వహించారు. సభలో బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. సెక్రటరీ మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రంగాలలో రాణించేందుకు అన్ని సదుపాయాలను యాజమాన్యం కల్పిస్తుందని తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ డి.రామ్మోహన్ రావు మాట్లాడుతూ మానసిక ఆనందాన్నే కాకుండా ఆరోగ్యంగా ఉండటానికి కూడా ఆటల పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు. కాలేజీ ప్రిన్సిపల్ టి. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కబడ్డీ టీం నుంచి నలుగురు, వాలీబాల్ టీం నుంచి ఒకరు సౌత్ జోన్‌కు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఇంజినీరింగ్ ప్రిన్సిపల్ ఎస్‌కె. నజీర్, సెకండ్ షిఫ్ట్ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ రవికుమార్, పాలిటెక్నిక్ కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

కబడ్డీ విజేతలతో అధ్యాపకులు

పోస్టల్ ఖాతాదారులు

అధిక వడ్డీని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి బాపట్ల

పోస్టల్ పొదుపు ఖాతాలపై కేంద్ర ప్రభుత్వం పెంచిన వడ్డీరేట్లును ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని తెనాలి పోస్టల్ సూపరింటెండెంట్ కొల్లూరు రమేష్ తెలిపారు. బాపట్ల ప్రధాన తపాలా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి పోస్టల్ పథకాలపై వడ్డీ రేట్లు పెరిగినట్లు తెలిపారు. ప్రధానంగా టైం డిపాజిట్లు, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీములపై వడ్డీ రేట్లు 0.5 నుంచి ఒక శాతం వరకూ పెరిగినట్లు తెలిపారు. ఖాతాదారులు తమ ఖాతా లావాదేవీల నిర్వహణ , ఖాతాలో సొమ్ము నిల్వల వివరాలు మెసేజ్ రాకపోతే తక్షణమే 9392154505 నెంబర్ కి కాల్ చేసి బ్యాలెన్స్ వివరాలు తెలుసుకోవచ్చున్నారు. ఖాతాదారులుతమ ఖాతాకు మొబైల్ నెంబర్ ను పోస్ట్ ఆఫీస్ ద్వారా లింక్ చేసుకోవాలన్నారు. ఖాతాదారుల ఆర్థిక భద్రత కోసం తమ ఖాతా పుస్తకాలను తమ వద్దనే ఉంచు కోవాలని తెలిపారు. పదేళ్ల లోపు బాలికల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన సుకన్య సమద్ధి ఖాతా పొందేందుకు ఈనెల 9, 10 తేదీల్లో మెగా మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదేళ్ళ లోపు వయసు గల బాలికల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న కొల్లూరు రమేష్

కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి

ప్రజాశక్తి -బల్లికురవ

ఆశావర్కర్లకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి వరలక్ష్మి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం ఆశా డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం చట్ట ప్రకారం నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని కోరారు. ఆశా వర్కర్లను పర్మినెంట్ ఉద్యోగస్తులుగా గుర్తించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. పని ఒత్తిడిలో అనారోగ్యాన్ని గురై మరణించిన వారికి ప్రభుత్వం రూ.10 లక్షలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తంగరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గామాల్లో నిరంతరం ప్రజల ఆరోగ్యాల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రభుత్వ ఇస్తున్న అనేక సర్వేలు సహకరిస్తున్న ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా డే సందర్భంగా గుంటుపల్లి పిహెచ్‌సిలో ఆశా వర్కర్లతో మాట్లాడి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశాలు మాట్లాడుతూ తమకు కనీస అవసరాలకు సెలవులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు శివలీల, నాగమల్లేశ్వరి మరియమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తంగారాల వెంకటేశ్వర్లు

గిరిజనులతో మాట్లాడుతున్న రవిబాబు

చెంచుగూడెంలో ఎస్టీ కమిషన్ ఛైర్మన్ పర్యటన

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలం ఎరుకల కాలనీ, చెంచుగూడెం, దిగువమెట్ట తాండ గ్రామాల్లో మంగళవారం ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కుంభ రవిబాబు పర్యటించారు. గిరిజనులను కలిసి వారి స్థితిగతుల గురించి తెలుసుకున్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్, గిరిజన ప్రజాసమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవినాయక్, దిగువమెట్ట సర్పంచ్ అంజినాయక్, గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్జీ అందజేస్తున్న నాయకులు, కార్మికులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరపాలక సంస్థ పరిధిలో పనిచేసే పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) నాయకులు నగర మేయర్ గంగాడ సుజాతకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబసభ్యులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు బదులుగా వారి కుటుంబసభ్యులకు పని చేసుకునే అవకాశం కల్పించాలన్నారు. 60 ఏళ్ల దాటి విధుల నుంచి తొలగించిన కార్మికుల కుటుంబాలకు ఉపాధి కల్పించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని, ఈపిఎఫ్ రికార్డులు సరిచేయాలని కోరారు. కార్మికులకు అమలు చేస్తున్న ముఖ ఆధారిత హాజరును ఆపాలని విజ్ఞప్తి చేశారు. కోవిడ్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరారు. కార్మికుల మస్టర్ పాయింట్లలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. క్లాప్ డ్రైవర్లకు సకాలంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో యూనియన్ నాయకులు కొర్నెపాటి శ్రీనివాసరావు, శ్రీరామ శ్రీనివాసరావు, సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్, తదితరులు ఉన్నారు.

సచివాలయాన్ని సందర్శించిన మేయర్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగర మేయర్ గంగాడ సుజాత 18వ డివిజన్ పరిధిలోని చెరువుకొమ్ముపాలెం సచివాలయాన్ని మంగళవారం సందర్శించారు. సచివాలయం పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల గురించి అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న ఎయిడెడ్ స్కూల్‌ను మేయర్ తనిఖీ చేశారు. భోజనాన్ని స్వయంగా రుచిచూసి, పిల్లలకు వడ్డించారు.

ఇఒఆర్‌డికి డిఎల్‌పిఒగా అదనపు బాధ్యతలు

ప్రజాశక్తి-దరిశి

శోభన్‌బాబు

దరిశిలో ఇఒఆర్‌డిగా పని చేస్తున్న గుత్తా శోభన్‌బాబుకు కనిగిరి డిఎల్‌పిఒగా అదనపు బాధ్యతలు ఇస్తూ కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. దరిశిలో విస్తరణాధికారి (పిఆర్‌అండ్‌ఆర్‌డి) మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న గుత్తా శోభన్‌బాబు కనిగిరి డివిజనల్ పంచాయతీ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించడానికి నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన బుధవారం డిఎల్‌పిఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. కనిగిరిలో పనిచేస్తున్న క్రిష్ణమోహన్ సెలవు పైగా వెళ్లగా శోభన్‌బాబుకు బాధ్యతలు ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

శరవేగంగా టిడ్కో గృహ నిర్మాణాలు: కమిషనర్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

టిడ్కో గృహ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. కొప్పోలు వద్ద నిర్మాణంలో ఉన్న టిడ్కో గృహాలను కమిషనర్ మంగళవారం పరిశీలించారు. పనులపురోగతిపై టిడ్కో సిబ్బందితో మాట్లాడారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ టిడ్కోలో మొత్తం 4128 ఇళ్ల మంజూరు కాగా, కొప్పోలులో 2736,చింతలలో 1392 ఇళ్ల నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. 446మంది లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు మంజూరు అయ్యాయని తెలిపారు. మిగిలిన వారికి కూడా బ్యాంకు రుణాలు ఇప్పిస్తామని వివరించారు. 300చదరపు అడుగుల ఇళ్ల 1536 పనులు తుది దశలో ఉన్నాయని తెలిపారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పారు. బ్యాంకు లోన్లు మంజూరు కాని లబ్ధిదారులకు వెంటనే బ్యాంకు లోన్లు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. త్వరలోనే అన్నీ నిర్మాణ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని కమిషనర్ ఈసందర్భంగా పేర్కొన్నారు.

టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

డంపింగ్ యార్డు సందర్శన..

గుత్తికొండవారిపాలెం వద్ద ఉన్న డంపింగ్ యార్డును కమిషనర్ వెంకటేశ్వరరావు మంగళవారం సందర్శించారు. రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. అక్కడ చెత్తను పోగుచేసుకునే కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఒంగోలు నగరం ప్లాస్టిక్ రహిత నగరంగా ఉండేందుకు సహకరించాలని కోరారు. కమిషనర్ వెంట కార్పొరేషన్ ఇంజినీర్ కె మాల్యాద్రి, తదితరులు ఉన్నారు.

310 బస్తాల రేషన్ బియ్యం సీజ్

ప్రజాశక్తి-పిసిపల్లి

అక్రమంగా తరలిస్తున్న 310 బస్తాల రేషన్ బియ్యంను మంగళవారం సీజ్ చేశారు. వివరాల ప్రకారం మార్కాపురం నుండి కావలికి లారీ లోడుతో వెళ్తున్న బియ్యం లోడును పిసిపల్లి మండలంలోని రామాపురం సమీపంలో మంగళవారం వేకువజామున లారీ టైర్ పంచ్ కావడంతో ఇక్కడే లారీ నిలిచిపోయింది. కొందరు వ్యక్తులు లారీలోని బియ్యం రేషన్ బియ్యంగా గుర్తించి పిసిపల్లి ఎస్ఐ ఎ.నాగేశ్వరరావుకు ఫోన్ చేశారు. ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి ఎన్‌ఫోర్స్‌మెంటు, విజిలెన్స్ వారికి సమాచారం ఇచ్చారు. విజిలెన్స్ సిఐ ఐవివి సుబ్బారావు, ఎస్ఐ వెంగళరెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంటు వారు పరిశీలించి..

రేషన్ బియ్యాన్ని పట్టుకున్న అధికారులు

ప్రభుత్వం సరఫరా చేసే బియ్యంగా గుర్తించి కనిగిరి గోదాముకు తరలించారు. అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న లారీని అదుపులోకి తీసుకున్నారు.

మెడికల్ కళాశాల నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-మార్కాపురం

మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి మార్కాపురం మండలంలోని రాయవరం వద్ద జరుగుతున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించారు.

నిర్మాణ పనులు పరిశీలిస్తున్న జంకె

పనుల్లో వేగం పెంచాలని అక్కడ కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. అక్కడ జరుగుతున్న పనులను అధికారుల ద్వారా తెలుసుకున్నారు. నిర్మాణానికి అవసరమైన నిధులను ప్రభుత్వంతో మాట్లాడి సమకూరుస్తామని, సకాలంలో పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు.

భూకబ్జాలన్నీ ఆధారాలతో నిరూపిస్తాం..

- రాజకీయ సన్యాసం ఎప్పుడు చేస్తారో చెప్పాలి..
- తర్లుపాడు ఎంపిపి భూలక్ష్మికి...

టిడిపి మండల కన్వీనర్ ఉడుముల సూటి ప్రశ్న

ప్రజాశక్తి-మార్కాపురం

తర్లుపాడు మండలంలో ప్రజలు విసిగిపోయారని, వైసిపికి చెందిన వారు టిడిపిలో చేరుతున్న మాట వాస్తవమేనని తర్లుపాడు మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి అన్నారు. తమ వద్ద ఎంపిపి భూ లక్ష్మి తాలూకు భూ కబ్జాలు అనేకం ఉన్నాయని, ఆధారాలతో నిరూపిస్తామని పేర్కొన్నారు. మంగళవారం మార్కాపురం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చిన్నపరెడ్డి మాట్లాడారు. కేతగుడిపిలో టిడిపి చేపట్టిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో వైసిపికి చెందిన 25 కుటుంబాలు టిడిపిలో చేరినట్లు తెలిపారు. ఈ బాధను తట్టుకోలేక వైసిపికి చెందిన తర్లుపాడు ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మి టిడిపి నేతలపై అభాండాలు వేయడం సరికాదన్నారు. తమ పార్టీలో చేరిన వారు వైసిపికి చెందిన వారే అన్నారు. భూ కబ్జాల గురించి ఎంపిపి భూలక్ష్మి

మాట్లాడుతున్న చిన్నపరెడ్డి

మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బీసీలకు చెందిన విలువైన ఆస్తులు దొంగ డాక్యుమెంట్లతో అనుభవిస్తున్నట్లు ఆరోపించారు. ఆమె కుటుంబీకుల పేర అసైన్డ్ భూములు ఎకరాల కొద్దీ ఉన్నాయన్నారు. తామెక్కడా తప్పులు చేయలేదని, భూ కబ్జాలకు పాల్పడ లేదని ఎంపిపి భూలక్ష్మి చెప్పడం జరిగిందన్నారు. ఆధారాలతో నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తామని చెప్పారన్నారు. తర్లుపాడు సెంటర్లో ఎప్పుడు చర్చిద్దామో మీరే తేదీ నిర్ణయించాలన్నారు. రాజకీయ సన్యాసం కూడా ఎప్పుడు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తర్లుపాడు మాజీ ఎంపిపి పి.,యేసుదాసు, మంగలకుంట మాజీ సర్పంచి సంబుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-దరిశి

దరిశి నగర పంచాయతీలో ఎస్ఎస్‌పి కాలనీ వద్ద ఉన్న గురుకుల పాఠశాలలో ఒక విద్యార్థికి డెంగ్యూ సోకగా ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల, 19వ వార్డులో శానిటైజరు పనులు ముమ్మరంగా చేస్తున్నారు. చెట్లు కొట్టి, కాలువలో పూడికలు తీసి బ్లీచింగ్ చల్లారు. ఈ సందర్భంగా నగరపంచాయతీ ఛైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, కమిషనరు వై మహేష్, వార్డు కౌన్సిలరు దారం నాగమణి సుబ్బారావు పనులను పర్యవేక్షించారు.

ఉల్లికోడి తెగులుతో దిగుబడులు తగ్గుముఖం

ప్రజాశక్తి-దరిశి

వరిలో ఉల్లి కోడి తెగులు సోకడంతో ఆకు ఎండి దిగుబడులు తగ్గుతాయని, దానికి యాజమాన్య పద్ధతులు అవలంబించి రైతులు అధిక దిగుబడులు సాధించాలని స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం కీటకవిభాగపు శాస్త్రవేత్త ఎం.జాహ్నవి పేర్కొన్నారు. మంగళవారం దరిశి, ముండ్లమూరు మండలాలలో వరి పంట పొలాలను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

రమణయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న వెంకటేశ్వర్లు

గుండెపోటుతో యువకుడు మృతి

ప్రజాశక్తి-పిసిపల్లి

మండలంలోని వాకంవారిపల్లికి చెందిన అంధ్ర రమణయ్య(40) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మంగళవారం మృత దేహాన్ని సందర్శించి.. నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి.. సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మృతుడి సోదరుడు మాల్యాద్రి మూడు సంవత్సరాల క్రితం అనుమానాస్పద స్థితిలో మృతి చెందారని, అప్పటి నుండి మాల్యాద్రి కుటుంబానికి చేదోడువాదోడుగా రమణయ్య ఉంటున్నాడని పేర్కొన్నారు. రమణయ్య మృతితో రెండు కుటుంబాల వారు ఇబ్బందులు పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రెండు కుటుంబాలనూ ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఉన్నం చెన్నయ్య తదితరులు ఉన్నారు.

దుప్పి మాంసం విక్రేత అరెస్టు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

రాచర్ల మండలంలోని చిన్నగానిపల్లె గ్రామంలో చుక్కల దుప్పి మాంసం విక్రయిస్తున్న కుమార్ అనే వ్యక్తిని అటవీశాఖ అధికారులు అదుపులోనికి తీసుకున్నారు. ఈ ఘటనపై విచారణ నిర్వహిస్తున్నట్లు ఎఫ్ఆర్ఓ మధుప్రియ తెలిపారు. చిన్నగానిపల్లె గ్రామంలో దుప్పి మాంసం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో గ్రామానికి వెళ్లి విచారణ చేయగా మాంసం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల దగ్గర నుండి 25 కేజీల చుక్కల దుప్పి మాంసం స్వాధీనం చేసుకున్నట్లు ఎఫ్ఆర్ఓ తెలిపారు.

క్రీడాకారులకు వాసవీ క్లబ్ చేయూత

ప్రజాశక్తి-మార్కాపురం

నెహ్రూ యువ కేంద్ర, కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించే కబడ్డీ, వాలీబాల్ పోటీల ఫైనల్స్ తిరుపతిలో జరుగుతున్నాయి. ఈ ఫైనల్స్‌కు హాజరయ్యే విద్యార్థులకు రవాణాతో పాటు భోజన సదుపాయాలకు ఆర్థిక సహాయాన్ని వాసవీ క్లబ్ మంగళవారం అందజేసింది. కార్యక్రమంలో వాసవీ విజన్ క్లబ్ ప్రెసిడెంట్ గుర్రం రామారావు, సెక్రటరీ పెసల సుబ్రహ్మణ్యం, జిల్లా నాయకురాలు నారాయణం లావణ్య, రీజనల్ సెక్రటరీ సూరె కేశవరావు, జోన్ ఛైర్మన్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వెలుగూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుపరచడంలో

కార్మికుల పాత్ర మరువలేనిది

ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-పొదిలి

నగర పంచాయతీలో ప్రజలకు మెరుగైన పారిశుధ్యం అందించడంలో కార్మికుల పాత్ర మరువలేనిదని మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కరోనా సమయంలో పారిశుధ్య కార్మికులు అందించిన సేవలు వెలకట్టలేనివన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నినాదం ఇచ్చిన స్వచ్ఛసంకల్పంలో భాగంగా పంచాయతీకి అవసరమైన అన్ని వసతులూ సమకూర్చుతున్నట్లు తెలిపారు. పారిశుధ్య కార్మికులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన కార్మికులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు అందించారు. నగర పంచాయతీ కమిషనర్ డానియల్ జోసఫ్ మాట్లాడుతూ పట్టణంలోని 42 వేల జనాభాకు సకాలంలో మెరుగైన వసతులు కల్పించి పారిశుధ్య పనులను వేగవంతం చేసేందుకు ఉద్దేశించిన యంత్రాలను తెప్పించినట్లు వివరించారు. గత ఆరు నెలలుగా ప్రతి కార్మికుడికి 1వ తేదీన జీతం చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘం నాయకులు గూడూరి వినోద్ కుమార్ పారిశుధ్య కార్మికులకు బహుకరించిన దుస్తులను ఎమ్మెల్యే అందించారు. అనంతరం

పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందజేస్తున్న ఎమ్మెల్యే

పట్టణ ప్రజలకు మెరుగైన పారిశుధ్య పనులు అందించేందుకు ఉద్దేశించిన వీల్ బారోస్, పుష్ కార్ట్లు, కాంపాక్ట్ డస్ట్ బిన్స్, పెద్ద డస్ట్ బిన్‌లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, నగర పంచాయతీ అధ్యక్షురాలు ఎస్‌కె నూర్జహాన్ బేగం, శివాలయం ఛైర్మన్ యక్కలి శేషగిరిరావు, నగర పంచాయతీ గ్రామ సచివాలయ కన్వీనర్ గొలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, జి శ్రీను, బిసి సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాసులు, ఎస్‌సి సెల్ అధ్యక్షులు మల్లాపురం చిన్న నరసింహులు, నగర పంచాయతీ కమిషనరు డానియల్ జోసఫ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారుతి రావు, ఎఇ రవీంద్రుడు పాల్గొన్నారు.

పథకాలను ప్రజలకు వివరించాలి: బుర్రా

ప్రజాశక్తి-సిఎస్‌పురం

ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ తెలిపారు. స్థానిక ఆర్ఎంఎస్ కళ్యాణ మండపంలో మంగళవారం గృహ సారథుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమం లో ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు బి.వెంకటయ్య, నారాయణస్వామి దేవస్థానం ఛైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, షేక్.బుజ్జి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్

యక్కంటి శ్రీనివాస్‌రెడ్డి, భవనం కస్తూరెడ్డి, వైస్ ఎంపిపిలు కొడవల బెంజిమెన్, రుద్రపాటి శోభ పాల్గొన్నారు.

గృహ సారథులదే కీలక పాత్ర

హనుమంతునిపాడు: మండలంలోని సచివాలయాల పరిధిలో గల సచివాలయ కన్వీనర్లకు, గృహసారథులకు, పార్టీ శిక్షణ కార్యక్రమం మంగళవారం తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్ మాట్లాడుతూ సచివాలయ వాలంటీర్లకు అనుసంధానంగా ఏర్పాటు చేసిన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులదే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2024 విజయంలో కీలక పాత్ర అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి గాయం సావిత్రి, మాజీ ఎంపిపి గాయం బలరామిరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ మద్ది తిరుపతయ్య,

దళిత సర్పంచ్‌ను ఆహ్వానించకుండానే..

హనుమంతునిపాడులో జరిగిన సచివాయల కన్వీనర్లు, గృహసారథుల శిక్షణ కార్యక్రమ వేదికపైకి స్థానిక దళిత సర్పంచ్ కత్తి రాజారావును ఆహ్వానించపోవడం మండల కేంద్రంలో చర్చనీయాంశమైంది. దళిత సర్పంచ్ కావడం వల్లే వేదికపైకి ఆహ్వానించలేదని సర్పంచ్ బంధువు ఒకరు వాగ్వాదానికి దిగారు. గతంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి కూడా ఆహ్వానించలేదని సర్పంచ్ బంధువులు అంటున్నారు.

డాక్టరేట్ అందుకుంటున్న రాజశేఖరరెడ్డి

డాక్టరేట్ అందుకున్న 'రాజశేఖరరెడ్డి'

ప్రజాశక్తి-మార్కాపురం

మెకా నికల్ ఇండస్ట్రీలో ఉపయోగించే 'హీట్ ఎక్స్ఛేంజర్'లో 'నానో ఫ్లూయిడ్స్' ఉపయోగించి హీట్ రిమూవల్ రేట్ పెంచడంలో విజయం సాధించిన డాక్టర్ కందుల రాజశేఖరరెడ్డిని డాక్టరేట్ వరించింది. కందుల రాజశేఖరరెడ్డి తాను ఎంచుకున్న వృత్తిలో ప్రత్యేకంగా నిలవాలని ఎప్పుడూ తపన పడుతుండేవాడు. అందులో భాగంగా 'హీట్ ఎక్స్ఛేంజర్'లో 'నానో ఫ్లూయిడ్స్' ఉపయోగించి హీట్ రిమూవల్ రేట్ పెంచడంలో గత కొంత కాలంగా రీసెర్చ్ చేసి విజయం సాధించారు. ఈ మేరకు రాజస్థాన్ జెజెటి యూనివర్సిటీ రాజశేఖరరెడ్డికి డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈ డాక్టరేట్‌ను ఒరిస్సా గవర్నర్ గణేషి లాల్, యుజిసి బోర్డు సభ్యులు ఎస్‌కె యాదవ్‌ల ద్వారా రాజస్థాన్‌లోని జెజెటి యూనివర్సిటీలో జరిగిన 11వ స్నాతకోత్సవంలో పిహెచ్‌డి పట్టాను డాక్టర్ కందుల రాజశేఖరరెడ్డి అందుకున్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పొదిలి

కులమతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత సిఎం జగన్‌కు దక్కుతుందని ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాడు గృహసారథులు, వాలంటీర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 16 వేల ఇళ్ల స్థలాలు ఇచ్చామన్నారు. జెఎన్ఆర్ గ్రూప్ సహకారంతో ఇళ్ల నిర్మాణంలో వేగం పెరిగిందన్నారు. కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ పరిశీలకులు హుమయీబుల్లా, మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు, మాజీ మండల కన్వీనర్ గుజ్జుల సంజీవరెడ్డి, నియోజకవర్గ ఆహార సలహా సంఘం సభ్యులు కొండ్రగుంట సుబ్బారావు పాల్గొన్నారు.

శ్రీశైలం రోడ్డులో ఓ మలుపు..

మలుపులతో పొంచి ఉన్న ప్రమాదాలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

దోర్నాల నుండి శ్రీశైలం వెళ్ళే రహదారి నల్లమల ఘాట్ రోడ్డుతో ఉంది. ఈ రహదారిలో ఎత్తు పల్లాలు, పెద్ద పెద్ద మూల మలుపులు ఉన్నాయి. దీంతో ఈ రహదారిలో ప్రయాణం కష్టంగా మారుతోంది. నిత్యం ఏదోఒక చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ రహదారిలో వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. అసలే అసలే మహాశివరాత్రి పండుగ సీజన్ కావడంతో ఇంకా ఎక్కువ సంఖ్యలో వాహనాలు రాకపోకలు తిరుగుతాయి. ఇలాంటి రహదారిలో కనీస జాగ్రత్తలు తీసుకోవాల్సిన అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో వాహనదారులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దోర్నాల మండల కేంద్రం నుండి శ్రీశైలం వెళ్లే నల్లమల అటవీ రహదారిలోని సమస్యల గురించి వాహనదారుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మలుపు మలుపు వద్ద మార్జిన్లు సరిగా లేవు, మూల మలుపుల వద్ద వాహనాలు కనిపించవు, ఎత్తుగా పెరిగిన చెట్లతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. హెచ్చరిక బోర్డులు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు.

పామును పట్టుకుంటున్న అటవీశాఖ సిబ్బంది

నెలలో 33 పాములు పట్టివేత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం అటవీశాఖ కార్యాలయ పరిధిలో జనవరి నెలలో వివిధ రకాల 33 పాములను పట్టుకున్నట్లు యర్రగొండపాలెం అటవీశాఖ డిప్యూటీ రేంజర్ శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. యర్రగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు మండలాల్లో స్నేక్ క్యాచర్ మల్లికార్జున 24 పాములను పట్టుకున్నారని చెప్పారు. అలాగే దోర్నాల రేంజ్ పరిధిలో 9పాములు పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.పట్టుకున్న పాములన్నిటిని నల్లమల అటవీ ప్రాంతంలో వదిలేసినట్లు తెలిపారు.

కానిస్టేబుల్ పరీక్షలో విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఏపీ కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలో యర్రగొండపాలెంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ కళాశాలకు చెందిన 8 మంది విద్యార్థులు షేక్ కరీముల్లా, టి కిరణ్, జి గాయత్రి, పి శ్రీనివాసులు, బి సాయిమనోజ్, ఎం.కమలాకర్, ఎం.పెద్దఏకోబు, ఎ నాగమ్మ మంచి మార్కులు సాధించి ప్రిలిమ్స్ పరీక్షలో అర్హత సాధించారు. వీరిని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్ నాయుడు, అధ్యాపకులు పి రామకోటయ్య, పి ప్రదీప్, తోటి విద్యార్థులు అభినందించారు.

విద్యార్థుల సమాచారం వెంటనే పంపాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని అన్ని ప్రయివేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం ఎంఈఓ పి ఆంజనేయులు అధ్యక్షతన రాష్ట్ర ఐటి సెల్ అధికారి శ్రీధర్, జిల్లా ఐటి సెల్ అధికారి కృష్ణకుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటి సెల్ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ప్రయివేటు పాఠశాలల యాజమాన్యం తప్పకుండా పూర్వ ప్రాథమిక విద్యార్థుల సమాచారాన్ని ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిఆర్‌పిలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ కార్యక్రమంలో గూడూరి ఎరిక్షన్‌బాబు

ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతున్నారు..

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి మొదటి రోజు నుండి ఇప్పటివరకు ప్రజలపై ఆర్థిక భారాలు మోపటం తప్ప.. ఒక్క సంక్షేమం కూడా అందించలేదని టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలోని ఆర్చి వీధి, వేగినాటి వీధి, విశ్వనాథ్ బజార్, సుబ్బారావు మెస్ బజార్, గోల్డ్ షాప్ వీధిలలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ మస్తాన్ వలి, మంత్రునాయక్, పయ్యావుల ప్రసాద్, ఎస్ ఎండి యూసుఫ్, కాకర్ల కోటయ్య, సర్పంచ్ సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

కరెన్సీపై అంబేద్కర్ ఫోటోని ముద్రించాలి

ప్రజాశక్తి-సింగరాయకొండ

కరెన్సీ నోట్లపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోని ముద్రించాలని డాక్టర్ జి.వరశురాం డిమాండ్ చేశారు. రమాబాయి జయంతి సందర్భంగా సింగరాయకొండ అంబేద్కర్ విగ్రహం దగ్గర మంగళవారం నాడు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జై భీమ్ పీపుల్స్ జెఎసి జాతీయ అధ్యక్షులు అంబటి కొండలరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జై భీమ్ పీపుల్ జేఏసీ కర్ణాటక అధ్యక్షులు తలారి మల్లికార్జున్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు అల్లు వెంకటేశ్వర్లు, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఆవుల కోటేశ్వరరావు , ప్రకాశం జిల్లా యువజన అధ్యక్షులు అంబటి అంబేద్కర్ తేజ, శింగరాయకొండ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కూతల ప్రసాద్ పాల్గొన్నారు.

తాగునీటి సౌకర్యానికి ఆర్థిక సహకారం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు పట్టణం యాదవబజారులో 350 మంది విద్యార్థులు, 20 మంది సిబ్బంది ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వాటర్ ప్లాంట్ పని చేయటం లేదు. విద్యార్థులు, ఉపాధ్యాయులు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న రిటైర్ ప్రధానోపాధ్యాయులు రాంభూపాల్‌రెడ్డి వెంటనే పాఠశాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించి, ఈ విద్యా సంవత్సరం ముగిసే వరకు ప్రతిరోజు మినరల్ వాటర్ అందించుటకు ఆర్థిక సాయం అందజేశారు.

ఆరోగ్య సిబ్బందికి సూచనలిస్తున్న వైద్యాధికారులు

ఆరోగ్య నివేదిక ఇవ్వాలి

వైద్యాధికారి బాలాజీ

ప్రజాశక్తి-టంగుటూరు

ఆరోగ్య సిబ్బంది టంగుటూరు పంచాయతీ పరిధిలోని ప్రతి ఇంటినీ సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బాలాజీ అశోక్ ఆదేశించారు. కుష్టు వ్యాధి నివారణ పక్షోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఆరోగ్య సిబ్బందికి వైద్యాధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అశోక్, సర్పంచి మద్దిరాల మమత మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్రా జగదీష్ బాబు, పీహెచ్ సీ సీహెచ్‌ఓ డిఎస్ వెంకటేశులు, దామా వెంకటేశ్వర్లు, ఆరోగ్య సహాయకులు వై సురేష్, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యారంగాన్ని కాషాయీకరణ చేయొద్దు

కలెక్టరేట్ వద్ద నిరసన

ప్రజాశక్తి -బాపట్ల

విద్యారంగాన్ని కార్పొరేటీకరణ పేరుతో కాషాయీకరణ చేసే నూతన జాతీయ విద్యావిధానం రద్దు చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు యు.గనిరాజు డిమాండ్ చేశారు. జాతీయ నూతన విద్యావిధానం-2020ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ అఖిల భారత విద్యా హక్కు వేదిక, రాష్ట్ర విద్యా పరిరక్షణ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా కలెక్టరేట్ వద్ద మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గనిరాజు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ప్రజా వ్యతిరేకమైనదన్నారు. రిజర్వేషన్లకు ఎగనామం పెడుతుందని తెలిపారు. రాష్ట్రాల ఫెడరల్ హక్కులను హరిస్తుందని దుయ్యబట్టారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తూ పాఠశాలలను ముక్కలు చేస్తుందని విమర్శించారు. 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసి సుమారు 3వేల ప్రాథమిక పాఠశాలలను రద్దు చేసినట్లు తెలిపారు. విద్యా హక్కు చట్టానికి విరుద్ధంగా మాత భాషా మాధ్యమాన్ని లేకుండా చేశారని విమర్శించారు. తెలుగు మీడియంలో చదువుకోవాలంటే ప్రక్క రాష్ట్రలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. రాష్ట్రంలో మూడున్నరేళ్లుగా 50వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నా ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని తెలిపారు. ఈనెల 1న ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 2.5 శాతం మాత్రమే కేటాయించినట్లు తెలిపారు. 1966లో కొఠారి కమిషన్ సూచించిన విధంగా కేంద్ర బడ్జెట్ లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్ లో 30 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ప్రసాద్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి పి.ప్రసన్న, నాయకులు హఫి, సుధ, శేషాద్రి పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

ఎమ్మెల్సీగా 'మీగడ'ను గెలిపించుకోవాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-పెద్దారవీడు

త్వరలో జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల అభ్యర్థిగా మీడగ వెంకటేశ్వరరెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి తెలిపాడు. వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీగడ వెంకటేశ్వరరెడ్డి గెలుపు కోసం ప్రజా సంఘాల సమావేశం మండల కేంద్రమైన పెద్దారవీడులోని మండల కార్యాలయాల సము దాయంలో మంగళ వారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మీగడ ప్రజల మనిషిగా పేరు తెచ్చు కున్నారన్నారు. ప్రజల కోసం పనిచేసే మీగడను పట్టభద్రులు గెలిపించు కోవాలన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటును మీగడకు వేయాలని విజ్ఞప్తి చేశారు. మీగడను ప్రజా సంఘాలు బల పరిచాయన్నారు. శాసన మండలిలో ప్రజావాణి వినిపించేందుకు మీగడను గెలిపించుకుంటేన మనందరికీ మనుగడ ఉంటుందన్నారు. అనంతరం ప్రజా సంఘాల కమిటీ మండల స్థాయిలో ఏర్పడింది. కమిటీ కన్వీనర్‌గా వెన్నా శ్రీనివాసరెడ్డి నియ మితులయ్యారు. సభ్యులుగా అల్లు వీరారెడ్డి, గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సయ్యద్ ఖాశిం, వి.శ్యాంసన్, కంచర్ల రామాంజనేయ గౌడ్, ఎల్లయ్య, వై.వెంకటేశ్వరరెడ్డి, దొడ్డా సుబ్బారెడ్డి, గాలి వీరారెడ్డి, జి.మల్లయ్య, గురునాథం, డి.తిరుపతిరెడ్డి, డి.బాలచెన్నారెడ్డి. షేక్ నబీరసూల్ నియమితులయ్యారు. ఈ సమావేశంలో పెద్దారవీడు మాజీ సర్పంచి అల్లు పెద్ద అంకిరెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు డికెఎం.రఫీ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్

కంభం రూరల్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ తక్షణమే జీతాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగ ళవారం కంభం వచ్చిన సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఫిబ్రవరి నెల వచ్చి 7 రోజులు పూర్తయినప్పటికీ ఇప్పటి వరకూ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదని తెలిపారు. 1వ తేదీన ఇవ్వాల్సిన జీతాలు నేటికీ ఇవ్వ లేదన్నారు. నెలంతా పనిచేసిన ఉద్యోగులు, ,ఉపాధ్యాయులకు 1వ తేదీనే జీతాలు ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. జీతాలపై ఆధారపడి కుటుంబాన్ని పోషించుకునే ఉద్యోగులకు 7 రోజులు గడిచినా జీతాలు రాకపో వడంతో ఇఎంఐలు కట్టక పెనాల్టీలు పడు తున్నాయన్నారు. ఇంటి అద్దెలు, పాలబిల్లులు, ఇతర అప్పులు చెల్లించలేక మనోవేదనకు గురవు తున్నారన్నారు. హాస్పిటల్ ఖర్చులు, పిల్లలు ఫీజులు కోసం ఆందోళన పడుతున్నారన్నారు.ఎన్నికల ముందు ఉద్యోగులు కళ్ళలో ఆనందం చూడాలని, ఉద్యోగి సంతోషంగా ఉన్నపుడే సంతోషంగా పనులు చేయగలరని చెప్పిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సకాలంలో జీతాలు ఇవ్వడం లేదని తెలిపారు. డిఎలు ప్రకటించకుండా ఉద్యోగులను వేదనకు గురిచేస్తున్నారన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లిం చేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్రప్రభుత్వం ప్రకటించి పెండింగ్‌లో ఉన్న రెండు డిఎలను ఇవ్వాలని కోరారు.

శంఖవరంపాడులో గ్రామసభ

ప్రజాశక్తి అద్దంకి

మండల పరిధిలోని శంఖవరంపాడు గ్రామంలో జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష పథకం రీ సర్వే కార్యక్రమంలో మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. సభకు గ్రామ పరిపాలన అధికారి సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రెవెన్యూ సేవలు ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విఎస్. ఆనంద్ రాజు, పంచాయతీ సెక్రెటరీ కళ్యాణి, గ్రామ సర్పంచి రాంబాబు, ఎంపిటిసి అంజిరెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో అధ్యాపకులు

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి బాపట్ల

బాపట్ల వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ విద్యార్థులకు తాఫే ట్రాక్టర్ల తయారీ కంపెనీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రాంగణ ఎంపిక నిర్వహించారు. మూడంచెల ఎంపిక విధానం ద్వారా ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికల్లో వ్యవసాయ ఇంజినీరింగ్ బిటెక్ చివరి ఏడాది విద్యార్థులు పిలిగే రాహుల్ , జి .మోహన్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. రూ.6 లక్షల వార్షిక వేతనంతో విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల అసోసియేట్ డీన్ డిడి. స్మిత్ తెలిపారు. ఇతర కంపెనీల ప్రాంగణ ఎంపిక నియామకాల ప్రక్రియ కొన సాగుతుందని ఆయన తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అసోసియేట్ డీన్ స్మిత్, కళాశాల ఉద్యోగ నియామక అధికారి విష్ణువర్ధన్, కళాశాల ఆచార్యులు రామిరెడ్డి , ఎం .మాధవ, ఆర్. గణేష్ బాబు ,జి .వీరప్రసాద్,లావణ్య, బి. శ్రీనివాసుల రెడ్డి, బి.హరిబాబు , కృపావతి తదితరులు అభినందించారు.

100వ రోజు అన్నదానం

ప్రజాశక్తి- బాపట్ల

బాపట్లలో టిడిపి టిడిపి నాయకులు వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ మంగళవారం 100వ రోజుకు చేరింది. టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ శత జయంతి సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో నరేంద్ర వర్మ బాపట్లలో అన్న క్యాంటీన్ నిర్వహణకు వంద రోజుల క్రితం శ్రీకారం చుట్టారు. నరేంద్ర వర్మ సౌజన్యంతో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు 100వ రోజు బాపట్ల పట్టణానికి చెందిన సాయి పవన్, సాయి సజన తనయ చిన్నారి సాయి ఆధ్యా పుట్టినరోజు సందర్భంగా చిన్నారి తల్లి దండ్రులు అందించిన సహకారంతో 350 మంది పేదలకు అన్న క్యాంటీన్ ద్వారా అన్నదానం నిర్వహించారు.

అన్నదానం చేస్తున్న టిడిపి నాయకులు

9న రావిపూడి జయంతి

ఇంకొల్లు రూరల్: మండల పరిధిలోని నాగండ్ల గ్రామంలో ఈనెల 9న రావిపూడి వెంకటాద్రి 102వ జయంతి నిర్వహిస్తున్నట్లు ఇంకొల్లు రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ అధ్యక్ష కార్యదర్శులు మేడూరి సత్యనారాయణ, కరి హరిబాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కవి రాజాశ్రమం ఆవరణలో సంతాప సభ, గ్రంథావిష్కరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా కేరళకు చెందిన భారత హేతువాద సంఘం వైస్ చైర్మన్ శ్రీనిపట్టతానం, కెకె. రాధాకృష్ణన్, రావెల సాంబశివరావు, కరి హరిబాబు, కె.శ్రీనివాసాచారి, అడియాల శంకర్, అబ్దుల్ కలాం, రేజేటి వెంకటేశ్వర్లు, కరణం రవీంద్రబాబు, సింహాద్రి యల్లమందారెడ్డి, చుంచు శేషయ్య, వీరగంధం ఆంజనేయులు, భగీరథ, కోటేశ్వరరావు, కాకి రాజశేఖర్ హాజరుకానున్నట్లు తెలిపారు. అనంతరం రావిపూడి రచించిన మరపురాని ముచ్చట్లు గ్రంథాన్ని కుర్రా హనుమంతరావు ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రావిపూడి రచించిన హేతుత్వం-మతతత్వం గ్రాంథాన్ని డాక్టర్ గుమ్మా వీరన్న ఆవిష్కరిస్తారని తెలిపారు. మేడూరి సత్యనారాయణ రచించిన హేతువాద మానవవాద ఉద్యమ మార్గదర్శి రావిపూడి వెంకటాద్రి గ్రంథాన్ని షేక్ దరియావలి ఆవిష్కరిస్తారని తెలిపారు.

మహిళకు రక్తదానం

అద్దంకి : రక్త హీనతతో బాధ పడుతూ అద్దంకి పట్టణంలోని డాక్టర్ రంగారావు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రోగి వీరవల్లి ధనలక్ష్మికి రోటరీ క్లబ్ అఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదానం చేశారు. అద్దంకి కొత్త పసుమర్తిపాలెంకు చెందిన కరెంట్ మేస్త్రి తన్నీరు వెంకటేశ్వరావు రక్తం దానం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ సందిరెడ్డి శ్రీనివాసరావు, రొటేరియన్ చుండూరి మురళీ సుధాకరరావు, రోటరీ సభ్యులు చప్పిడి వీరయ్య, గార్లపాటి శ్రీనివాసరావు, హాస్పిటల్ ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు

ద్రోణాదుల విద్యార్థి ప్రతిభ

మార్టూరు రూరల్ : దేశవ్యాప్తంగా విడుదలైన జెఇఇ మెయిన్స్ ఫలితాలలో మండల పరిధిలోని ద్రోణాదుల గ్రామానికి అక్షయ్‌కార్తీక్ 99.71 పర్సంటైల్ సాధించాడు. మండలంలో టాపర్‌గా నిలిచాడు. యద్దనపూడి మండలం పూనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రేపురి శ్రీనివాసరావు, విజయకుమారి దంపతుల కుమారుడైన అక్షయ్ కార్తీక్ గుంటూరు భాష్యం కళాశాలలో సిఇ బ్రాంచిలో విద్యనభ్యసిస్తున్నాడు. ఈ సందర్భంగా అక్షయ్ కార్తీక్‌ను గ్రామస్తులు అభినందించారు.

ఆనంద్‌బాబును కలిసిన డోలా

ప్రజాశక్తి - భట్టిప్రోలు

టిడిపి బిసి సెల్ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా ఐలవరం గ్రామానికి చెందిన డోలా శివ శంకర్ నియమితులయ్యాడు.అందులో భాగంగా మాజీమంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబును శివశంకర్ ఆయన నివాసంలో కలసి కతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివద్ధికి తన వంతు కృషి చేస్తామని శంకర్ తెలిపాడు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాచర్ల నాగరాజు, దీపాల ప్రసాద్, వామనపల్లి కొటేశ్వరరావు, జొన్నాదుల వెంకటేశ్వరరావు, యల్లారయ్య పాల్గొన్నారు.

ఎ సర్టిఫికెట్ పరీక్ష

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక టిఎం.రావు ఉన్నత పాఠశాలలో 20 మంది ఎన్‌సిసి క్యాడేట్ లకు 'ఎ' సర్టిఫికెట్ పరీక్షలు మంగళవారం నిర్వహించారు. గుంటూరు 10ఎ బెటాలియన్‌కు చెందిన గర్ల్స్ అధికారులు ఈ పరీక్షలు నిర్వహించారు. ధూళిపుడి ఉన్నత పాఠశాల నుంచి ఇద్దరు క్యాడేట్‌లు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రామకోటేశ్వరరావు,పార్వతి పాల్గొన్నారు.

హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని

సోషల్ వెల్ఫేర్ డీడీకి ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డీడీకి విన్నవిస్తున్న బాలుడి కుటుంబసభ్యులు

ఒంగోలు తూర్పుపాలెం ఎస్సీ హాస్టల్ -3 వార్డెన్ ఆవులమంద శ్రీనివాసరావును సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ డిమాండ్ చేశారు. విద్యార్థిని అకారణంగా కొట్టిన వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని కోరుతూ దాడికి గురైన రితీష్ తల్లి, బంధువులతో కలిసి జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మానాయక్ కు అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిహెచ్ వినోద్ మాట్లాడుతూ పి.రితీష్ అనే 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని వార్డెన్ శ్రీనివాసరావు ఆదివారం రాత్రి గోల చేస్తున్నారనే కారణంతో విచక్షణ రహితంగా కాలితో తన్నుతూ కులం పేరుతోబూతులు తిడుతూ దాడి చేశాడన్నారు. ఈ దాడిలో విద్యార్థి చెయ్యి మణికట్టు విరిగిందని, తలకు గాయమైందన్నారు. ఇంత జరిగినా ఇంటికి మాత్రం ఫోన్ చేసి విషయం చెప్పలేదని, విద్యార్థులకు భోజనం కూడా సరిగ్గా పెట్టడం లేదన్నారు. ఉదయం పూట 1 ఇడ్లీ మాత్రమే పెట్టి పస్తులు పెడుతున్నాడని, పలు దఫాలుగా విద్యార్థి తల్లికి ఫోన్ చేసి అసభ్యంగా, లైంగికంగా వేదిస్తున్నాడు. గత 3నెలల నుండి హాస్టల్ వార్డెన్ వ్యవహార శైలిపై నిత్యం సమస్యలు వస్తున్నాయన్నారు. 2సార్లు తల్లిదండ్రులు మందలించిన మార్పు రాలేదని, ఉన్నతాధికారుల నిర్లక్ష్యం ఉందన్నారు. ఈ విషయంలో కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రత్యేక కమిటీ వేసి లోతైన పరిశీలన చేయాలన్నారు. తక్షణం వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ఏఎస్‌డబ్ల్యు సమక్షంలో పరిశీలన చేయించి, శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు రానివ్వకుండా హాస్టల్ నడుపుతామని హామీ ఇచ్చారు.

జెఇఇ మెయిన్స్‌లో విద్యార్థుల ప్రతిభ

- 'శ్రీ సరస్వతి' విజయదుందుభి
- 99.07 పర్సంటైల్ సాధించిన కె.సాయి మాధవ్
- అభినందించిన యాజమాన్యం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జెఇఇ మెయిన్స్ 2023లో శ్రీ సరస్వతి విద్యాసంస్థల విద్యార్థులు జాతీయ స్థాయిలో విజయదుందుభి మోగించారు. కళాశాలకు చెందిన కంఠ విష్ణు మాధవ్ 99.07 పర్సంటైల్ సాధించి ఔరా అనిపించారు. స్థానిక శ్రీ సరస్వతి డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో విద్యాసంస్థల ఛైర్మన్ ఎవి రమణారెడ్డి మాట్లాడారు. కంఠ విష్ణు మాధవ్ 99.07 పర్సంటైల్‌తో జాతీయ స్థాయిలో ముందు వరుసలో ఉన్నారన్నారు. కేశవరపు నితీష్ రెడ్డి 96.77,అంబటి శంకర్‌రెడ్డి 96.36, బుర్రా ఆకాష్ 94.59, నేరెళ్ల వెంకట నవీన్ కుమార్ 94.29,పేరం వివేకానందరెడ్డి 92.66, కైలాష్ అన్న కుమార్ రాయ్ 90.60 పర్సంటైల్‌తో తమ సత్తా చాటారన్నారు. 90కి పైగా పర్సంటైల్‌ను ఏడుగురు, 80కి పైగా పర్సంటైల్‌ను 28 మంది, 70 కిపైగా పర్సంటైల్‌ను 64 మంది విద్యార్థులు సాధించారన్నారు. జెఇఇ అడ్వాన్స్డ్ 2023కు 123 మంది విద్యార్థులు క్వాలిఫై అయినట్లు తెలిపారు. జిల్లాలో ఐఐటి, నీట్, జెఇఇ మెయిన్స్, ఎంసెట్ లలో జాతీయ స్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించేందుకు వీలుగా శ్రీ సరస్వతిలో ఉన్నట్లు తెలిపారు. కార్పొరేట్ ప్యాకల్టీతో ప్రత్యేక మైన శిక్షణ ఇప్పిస్తూ సాధారణ విద్యార్థుల చేత అసాధారణ ర్యాంకులు, మార్కులు సాధిస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లితండ్రులు తమపై పెట్టిన బాధ్యతను విజయవంతంగా నెరవేరుస్తున్నామన్నారు. ఈ పర్సంటైల్‌లు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపక బృందానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ పర్సంటైల్‌లు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు ఎ గణేష్‌రెడ్డి, ఎ గంగాశంకరరెడ్డి, సిఇఓ ఎన్‌వి సురేష్, డీన్, ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల మధ్య చెత్తకుప్పలు లేకుండా చర్యలు

అధికారులకు కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశం

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

గ్రామాలలో ఇళ్ల మధ్య, రహదారుల వెంట చెత్తకుప్పలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె విజయకృష్ణన్ ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో మంగళవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. పారిశుధ్యంతో పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ చెప్పారు. అధికారుల నిర్లిప్తతతో చెత్త సంపద కేంద్రాలు అధ్వాన్నంగా ఉన్నాయని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. వర్మి కంపోస్ట్ ఎరువు తయారీ విధానంపై అధికారులకు అవగాహన లేకపోవడం సంపద సృష్టించలేక పోవడం ఏమిటని నిలదీశారు. ఏర్పాటు చేసిన కేంద్రాల నిర్వహణ సరిగా లేక గ్రామాలలో చెత్త కుప్ప నిల్వలు పెరిగిపోతున్నాయని మండిపడ్డారు. అధికారులు పనిచేయకుండా కారణాలు, వంకలు చూపితే సహించేది లేదన్నారు. ప్రధానంగా కొల్లూరు, భట్టిప్రోలు, కర్లపాలెం, వేమూరు, అద్దంకి మండలాలలో చెత్త సంపద కేంద్రాల నిర్వహణ అధ్వాన్నంగా ఉందన్నారు. ఆ మండలాల్లోని అధికారుల పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ప్రధాన రహదారుల వెంట చెత్త కనిపిస్తే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి శనివారం పారిశుధ్య కార్యక్రమాలు విధిగా నిర్వహించాలని ఆదేశించారు.

గడపగడపకు మనప్రభుత్వం అభివృద్ధి పనులు నేటికీ ప్రారంభించకపోవడంపై సంబంధిత అధికారులను కలెక్టర్ మండలాల వారీగా నిలదీశారు. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేయాలన్నారు. బాపట్ల రెవెన్యూ డివిజన్ పరిధిలో 68 పనులు మొదలు కాలేదన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. ప్రాధాన్యతక్రమంలో పనులు పూర్తిచేయాలని, నేటికి మొదలుకాని పనులను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులను తక్షణమే ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం గడువులోగా పూర్తిచేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. రేపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో నేటికి 14 సచివాలయాలు, మరో 16 వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణం ప్రారంభం కాకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా 526 ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ విజయ కష్ణన్ తెలిపారు. చీరాల రెవిన్యూ డివిజన్ లో గడిచిన నెలరోజులలో 42,619 సేవలు ప్రజలకు అందాయని కలెక్టర్ చెప్పారు. సేవలు మరింత విస్తతమయ్యేలా చూడాలన్నారు. కొరిశపాడు, కారంచేడు మండలాలలోని సచివాలయాలు సిబ్బంది బయోమెట్రిక్ హాజరు 81.94 శాతం ఉండడంపై అధికారులను నిలదీశారు. సిబ్బంది గైర్హాజరవుతున్నప్పటికి అధికారులు గుర్తించలేకపోవడంపై మండిపడ్డారు. బాపట్లలో అక్రమ లేఅవుట్లను అధికారులు తక్షణమే తొలగించాలని కలెక్టర్ విజయకష్ణన్ ఆదేశించారు. సంబంధిత లేఅవుట్ల యజమానులకు నోటీసులు జారీ చేయాలన్నారు. చట్టబద్ధం చేయించుకునే వారికి నిబంధనలు అనుసరించి జరిమానాలు విధించాలని చెప్పారు. రైతుభరోసా బీమాకోసం రైతులు ఇకెవైసీ నమోదు తక్కువగా ఉండడంపై కలెక్టర్ విజయకష్ణన్ అసంతప్తి వ్యక్తంచేశారు. అధికారుల పనితీరులో మార్పురావాలన్నారు. ఆయుష్మాభారతి కార్డుల ఇకెవైసి ప్రక్రియ సంతమాగులూరు మండలంలో 64.79 శాతం పెండింగ్ లో ఉండడంపై జిల్లా సంయుక్త కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలన ఉండాలని సూచనలు చేశారు. వై.ఎస్.ఆర్. కళ్యాణమస్తు పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో గుంటూరు, ప్రకాశం జిల్లాల జడ్పీ సీఈవోలు, డిపిఓ, పి ఆర్ ఎస్ఈ, డి.ఆర్.డి.ఏ పిడి, డిఎల్‌డిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

సచివాలయాల ద్వారా

ప్రజలకు మరిన్ని సేవలు అందించాలి

కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి బాపట్ల

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజలకు మరిన్ని సేవలు అందించడంలో వార్డు గ్రామ సచివాలయ సిబ్బంది విశేషంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. మంగళవారం గ్రామ వార్డు సచివాలయ యూనియన్ 2023 క్యాలెండర్‌ను కలెక్టర్ కార్యాలయంలో ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించేందుకు వార్డు గ్రామ సచివాలయ సిబ్బంది శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామవార్డు సచివాలయాల యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.నాగరాజు, కార్యదర్శులు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

నిర్మాణాలలో నాణ్యత పాటించాల్సిందే..

వెస్ట్ కాలనీ సీసీ రోడ్డును పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రజాశక్తి కథనానికి స్పందన

రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు

ప్రభుత్వ భవనాలు, సిమెంటు రోడ్లు, ఇతర నిర్మాణాల పనులలో సదరు కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాల్సిందేనని పంచాయతీరాజ్ క్వాలిటీ కంట్రోల్ ఏ ఈఈ ఎస్ ఎం బాషా పేర్కొన్నారు. మంగళవారం ప్రజాశక్తి జిల్లా టాబ్లాయిడ్‌లో ప్రచురితమైన 'సీసీ రోడ్డు నిర్మాణంలో నిబంధనలకు పాతర' వార్త కు పంచాయతీరాజ్ క్వాలిటీ, కంట్రోల్ అధికారులు స్పందించారు. పంచాయతీరాజ్ క్వాలిటీ కంట్రోల్ కందుకూరు డీఈఈ జి చంద్రమౌళి ఆదేశాల మేరకు పీ ఆర్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు టంగుటూరుకు విచ్చేసి సీసీ రోడ్డు నాణ్యత, సిమెంట్ రోడ్డు దూరం పరిధిని కొలతలు వేసి పరిశీలించారు. సిమెంటు రోడ్డుపై దాదాపు 8 చోట్ల యంత్రాన్ని రోడ్డులోకి పంపి మెటీరియల్ నమూనాలను తీశారు. ఈ మెటీరియల్ శాంపిల్స్ ను ల్యాబ్‌కు పంపి సమగ్ర పరిశీలన జరిపి నివేదికను క్వాలిటీ కంట్రోల్ ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు. నివేదిక వచ్చిన అనంతరం బిల్లు చెల్లింపులు, బాధ్యులపై చర్యలు చేపట్టే విషయమై ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకుంటారని పీఆర్ ఏఈఎస్ ఎం బాషా ప్రజాశక్తికి వివరించారు. కార్యక్రమంలో పీ ఆర్ టంగుటూరు ఇన్చార్జి ఏఈ కోట శ్రీహరి, వర్క్ ఇన్ స్పెక్టర్లు ఎన్ వెంకటేశ్వర్లు, కె గోపి, ఇంజనీరింగ్ సహాయకులు కె వినోద్ కుమార్, కాంట్రాక్టర్ పేరూరి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.